


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 17 ఆగస్టు 2025

## వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# సమర్థులే.. లేరా!

- నామినేటెడ్ పోస్టుల భర్తీలో జిల్లాకు మొండిచేయి
- సమర్థులైన నాయకులు లేరా?..
- మెప్పులు.. ప్రశంసలతోనే సరిపెడతారా?
- జిల్లా టీడీపీ క్యాడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి
- ఇప్పటి వరకు భర్తీ చేసినవి 132 కార్పొరేషన్లు
- ఒక్కటంటే ఒక్క చైర్మన్‌గిరి జిల్లాకు కేటాయించని ప్రభుత్వం
- రాష్ట్ర పదవుల కోసం ఎదురు చూస్తున్న నేతలు
- ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోని అధినేత బాబు
- సిఫార్సు చేయడంలో ఎమ్మెల్యేల ఉదాశీనత?

సూర్య ఫోకస్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప.. వైసీపీ అధినేత వైయస్.జగన్ సొంత జిల్లా. ఆపార్టీకి బాగా పట్టున్న జిల్లా. ఇది నిన్నటి మాటా. కానీ ఏడాది క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల నుంచి పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. తెలుగుదేశం పార్టీ జిల్లాలో గత వైభవాన్ని చాటుకునేలా నిటారుగా నిలబడింది. ఆదిశగా అడుగులు వేయటం ప్రారంభించింది. ఉమ్మడి కడప జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలను కూటమి తమ ఖాతాలో వేసుకోగా విభజిత కడపలో ఏకంగా ఐదు స్థానాలను గెలుచుకుంది. ఆ తరువాత జరిగిన నీటి సంఘం ఎన్నికల్లోను తమ సత్తా ఏపాటిదో ఆ పార్టీ నేతలు చాటుకున్నారు. అదే ఊపులో మహానాడును నభూతో న భవిష్యతి అనే రీతిలో నిర్వహించి శహబాస్ అనిపించుకున్నారు. నిన్నటికి నిన్న జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలను గెలుచుకుని రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. జిల్లా నాయకత్వం మొత్తం ఏకతాటిపై పని చేస్తూ జిల్లాలో టీడీపీ జెండాను రెపరెపలాడిస్తున్నారు. అంతా బాగానే ఉంది. అయినా ఎక్కడో జిల్లా తెలుగుతమ్ముళ్ళలో అసంతృప్తి కనిపిస్తోంది. తమకు సరైన గుర్తింపు లభించడం లేదనే ఆవేదన గూడుకట్టుకుంది. మంత్రి పదవి మొదలు నామినేటెడ్ పోస్టుల వరకు జిల్లాకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే సంశయం వారిలో నెలకొంది. జిల్లా నేతలకు సరైన ప్రాధానత్య దక్కడం లేదని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి భర్తీ చేసిన కార్పొరేషన్లలో కడప జిల్లాకు ఒక్కటి కూడా రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి దక్కకపోవడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. అర్హులైన సమర్థులు లేరని అధినేత, సీఎం చంద్రబాబునాయుడు భావిస్తున్నారని సెటారికల్ జోకులు వేస్తున్నారు. ఈ విషయాన్ని అధిష్టానం కూడా ఎందుకో సీరియస్‌గా తీసుకోడం లేదని తెలుస్తోంది.

కూటమి ప్రభుత్వం 14నెలల పదవీ కాలన్ని పూర్తి చేసుకుంది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజారంజకంగా దూసుకుపోతోంది. ఇటీవలే తొలి అడుగు కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్ళిన ప్రభుత్వం పాలనాపరమైన అంశాలు, సంక్షేమ పథకాల అమలు తీరు వంటివాటిపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంది. ప్రభుత్వపరంగా అంతాబాగానే ఉంది. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడిన నేతలను కూడా గుర్తించి వారికి సమున్నత స్థానం కల్పిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్. ఇప్పటికే పలు విడతలుగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లకు చైర్మన్లను, పాలక వర్గాలను ప్రభుత్వం నియమించింది. జిల్లా స్థాయిలో సహకార బ్యాంకులు, డీసీఎంఎస్‌లు, దేవస్థాన కమిటీలు, మార్కెట్ కమిటీలకు కూడా పాలక వర్గాలను నియమిస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్ రాకుండా భంగపడ్డ నేతులు, పొత్తుల్లో త్యాగం చేసిన నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంఛార్జిలు వంటి నేతలు సాధారణంగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు ఆశించడం మిగతా 2పేజీలో

## ప్రోటోకాల్ పక్కాగా... అమలు!

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధి ఆలస్యంగా వచ్చారు
- అన్ని ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారమే జరిగాయి



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్: జిల్లాలో ప్రోటోకాల్ విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరు కూరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ప్రోటోకాల్ విధులపై సంబంధిత రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే ప్రతి కార్యక్రమంను విజయవంతం ..మిగతా 4వపేజీలో

## ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

### త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైది మహమ్మద్ రఫీ పరార్ అయిన సంఘటన శని వారం ప్రొద్దుటూరులో చోటు చేసుకుంది. ప్రొద్దుటూరు సబ్ జైల్లో ఐదు మంది రిమాండ్‌లో ఉన్న నిందితులు ఉన్నట్లు, వీరి ని ఈరోజు ఉదయం 6 గంట లకు జైలు బ్యాకర్ల నుంచి బయ టికి వదిలగా, ఈ ఐదు మంది రిమాండ్ ఖైదీలను ముగ్గురు సబ్ జైలు అధికారులు సిబ్బంది పర్యవేక్షిస్తుండగా, ఉదయం 6 గంటలకు జైలులోపల శుభ్రంచేసుకుంటున్నా వీరిలో మహ మ్మద్ రఫీ సబ్ జైలు గోడ ఎక్కి, కరెంటు కంచెను దాటుకొని పరైరయినట్లు వెల్లినట్లు గుర్తించి అధికారులు గుర్తించారు. వివ రాల్లోకి కాగా ఈ విషయమై ..మిగతా 2వపేజీలో

## కోనేటిలో మృతదేహం లభ్యం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని లంకమల అభయా రణ్యంలోని పసుపుగుండంలో శుక్రవారం మధ్యాహ్నం మైదుకూరు పట్టణానికి చెందిన నలుగురు స్నేహితులు లంకమలకు చేరుకొని సరదాగ ఈత కోసం పసుపుగుండం వద్దకు చేరుకుని నీళ్లలోకి దిగారు స్నానమాచరిస్తూ అనంతరం ముగ్గురు యువకులు ఒడ్డుకు చేరుకోగా ఆటో మెకానిక్.. మిగతా 2వపేజీలో

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### పుత్తా ఆధ్వర్యంలో హోమాలు



4లో

## జాతికి ఆదర్శనీయం సర్దార్ డా. గౌతు లచ్చన్న!



2లో

# సమర్ధులే.. లేరా?

(మొదటి పేజీ తరువాయి)
పరిపాటి. వారి సమర్ధత, అర్హతలు, పార్టీ భవిష్యత్తు, సామాజిక సమీకరణలు.. వంటివన్ని పరిగణలోకి తీసుకుని అధినేత బాబు పదవులు పంపిణీ చేస్తుంటారు. ఇప్పటి వరకు అలాగే జరిగిందనే అభిప్రాయం పార్టీలో నెలకొంది. కొన్ని సందర్భాల్లో కొందరికి, కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరుగుతుంటుంది. ఒక సారి పొరపాటు జరిగినా అధినేత బాబు వాటిని సరిదిద్ది అందరికి సమాన అవకాశాలు కల్పిస్తారు. కానీ ఎందుకో విభజిత కడప జిల్లా నేతలకు పదువల పంపిణీలో అన్యాయం జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి ఈనెల 12న విడుదల చేసిన 31 కార్పొరేషన్ల చైర్మన్ల జాబితా చూసినా ఇది స్పష్టంగా అర్ధమవుతుంది. కడప జిల్లాలో కడప నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి(టీడీపీ), మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్(టీడీపీ), ప్రొద్దుటూరు నుంచి నంద్యాల వరదరాజులరెడ్డి(టీడీపీ) గెలుపొందగా జమ్మలమడుగులో బీజేపీ ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి గెలుపొందారు. వీరంతా మంత్రి పదవి కోసం ఎవరి స్థాయిలో వారు ప్రయత్నించారు..ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ అధినేత బాబు మాత్రం ఎమ్మెల్యే మాధవిరెడ్డికి టీడీపీ కోటా కింద, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి బీజేపీ కోటా ప్రభుత్వ విప్ పదవులతో సరిపెట్టారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మంత్రి వర్గంలో స్థానముంది. ఒక్క కడపకు మినహా. ఇది పక్కన పెడితే.. గతేడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల తర్వాత తొలి విడతగా సెప్టెంబరు 24న నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఇందులో కడప జిల్లాకు ఒరిగింది శూన్యం. కేవలం రెండు డైరెక్టర్ పదవులు మాత్రమే దక్కాయి. ఇందులో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆ పదవిని తిరస్కరించారు. ఆ జాబితాపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర అసంతప్తి కనిపించింది. అయితే భవిష్యత్తులో తమకు తప్పకుండా అవకాశం లభిస్తుందని జిల్లా నేతలు ఆశించారు. అందులో ప్రధానంగా పొత్తులో భాగంగా తమ శాసనసభ సీటును త్యాగం చేసి, అధిష్టానం ఆదేశాల మేరకు కడప పార్లమెంటు స్థానంలో పోటీ చేసి ఓడిపోయిన జమ్మలమడుగు సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి తోపాటు జంబారపు రమణారెడ్డి, ప్రొద్దుటూరు నుంచి ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సీఎం సురేష్, ముక్తియార్, ఈవి.సుధాకర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎం.లింగారెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, బచ్చల పుల్లయ్య, బద్వేల్ నుంచి నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి రితేష్‌రెడ్డి, కడప నుంచి ఎస్.గోవర్ధన్ రెడ్డి, బి.హరిప్రసాద్, అమీర్‌బాబు, దుర్గాప్రసాద్‌తో పాటు ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రతిపాదిస్తున్న మరికొంత మంది నేతలు, పులివెందుల నుంచి పేర్ల పార్థసారధి రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి నేతలు రాష్ట్రస్థాయి పదవులపై ఆశలు పెంచుకున్నారు. ఆమేరకు అధినేత బాబుకు సైతం పలు సందర్భాల్లో వినతిపత్రాలు సైతం సమర్పిస్తూ వస్తున్నారు. కానీ, ఫలితం కనిపించడం లేదు. కాగా, 2024 నవంబరులో 59 కార్పొరేషన్లకు, 2025 మే 11న మరో 22 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. అందులో కూడా జిల్లా నేతలకు చుక్కెదురే అయింది. కేవలం వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి మాత్రం కడపకు కేటాయించారు. కొందరికి డైరెక్టర్ పోస్టులు దక్కాయి. ఇలా ప్రతి జాబితాలో కడప జిల్లాకు అవకాశం దక్కుతుందని ఎదురు చూడటం.. నిరాశ చెందడం జిల్లా నేతలకు అలవాటుగా మారింది. ఈనెల 12న రాష్ట్ర ప్రభుత్వం 31 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ జాబితా విడుదల చేసింది. ఇందులోనూ కడప ప్రస్తావనే లేదు. జిల్లాను పూర్తిగా విస్మరించారు. ఉమ్మడి కడపలో విభజిత అన్నమయ్య జిల్లాకు రెండు చైర్మన్ పదవులు దక్కాయి. అదే విధంగా పొరుగు జిల్లాలైన సత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూలు, తిరుపతి జిల్లాల నేతలు కూడా పదవులు పొందారు. తాజా నియామకాలతో కలిపి ఇప్పటివరకు 132 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినట్లయింది. ఇందులో కడప జిల్లా నేతల పేర్లు భూతద్దం పెట్టి వెతికినా కనిపించవు.

**సమర్ధులైన నేతలు లేరా?..**

జిల్లా నేతలను అధిష్టానం ఎందుకో పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించినా, సాగునీటి సంఘాల ఎన్నికల్లో సత్తా చాటినా, మహానాడును ఊహించని విధంగా విజయవంతం చేసినా, జగన్ కోటపై టీడీపీ జెండా ఎగుర వేసినా.. అధిష్టానం వద్ద జిల్లా నేతల పలుకుబడి పెద్దగా పెరిగినట్లు కనిపించడం లేదు. నామినేటెడ్ పదవుల భర్తీలో జిల్లా నేతలకు దక్కుతున్న అవకాశాలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. అధినేత, సీఎం బాబు నుంచి మెప్పులు, మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. పదవులు పొందలేకపోతున్నారు. దీనికి కారణం ఎమ్మెల్యేల వైపు నుంచి కూడా కొంత ఉదాశీనత స్పష్టంగా కనిపిస్తోంది. ఆయా నియోజక వర్గాల్లో కీలక నేతలకు రాష్ట్రస్థాయి పదవులు దక్కితే ఎక్కడ తమ ప్రాబల్యం తగ్గుతుందోనన్న ఆందోళన ఒకరిద్దరిలో స్పష్టంగా కనిపిస్తోందని స్వయంగా పార్టీ క్యాడరే చెబుతోంది. ఇందులో లోతుపాతులను పరిశీలిస్తే నిజమేనేమో అనిపించేలా కనిపిస్తున్నాయి. సిఫార్సు లేఖలు ఇవ్వడం మొదలు.. అధినేత వద్ద నియోజక వర్గ నేతలకు నామినేటెడ్ పదవుల గురించి ప్రస్తావించడం వంటివి మెజారిటీ ఎమ్మెల్యేలు చేసినట్లు కనిపించ లేదు. ఇవన్ని చూస్తే రాష్ట్రస్థాయి చైర్మన్ పదువులు పొందే సమర్థులైన నేతలు జిల్లాలో లేరేమో అని అభిప్రాయం కలుగుతోంది. ఏదిఏమైనప్పటికీ జిల్లా టీడీపీ నేతలకు నామినేటెడ్ పదువుల భర్తీలో అన్యాయం జరుగుతోందని చెప్పవచ్చు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### చిన్ని కృష్ణుని,గోపిక వేషంలలో చిన్నపిల్లలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు లోని క్రిష్ణాలయంలో ఉదయం భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే గ్రామాలలో చిన్నారులను శ్రీకృష్ణుని వేషంలో, గోపిక వేషంలలో అలంకరించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూశ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం, "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మ తీసుకోవడం జరిగిందని శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం లోనికి పోతాడు అని దైవ సేవకులు పేర్కొన్నారు. భగవద్గీత జ్ఞానం కు వ్యతిరేకంగా జీవించినవాడు అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటి పోతాడు, అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం. అందుకే దేవుడు అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది. (జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా దేవుడే ఉన్నాడు అని మనం తెలుసుకోవాలని పండితులు తెలిపారు. దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎస్ ఆర్ వన్ తెలుగు గంగ డ్యామ్ వద్ద గల గోశాల వద్ద అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన రెండు జతల మహిళలు పెద్ద ఎత్తున కోలాటం నిర్వహించారు.

## ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

(మొదటి పేజీ తరువాయి)



సబ్ జైల్ అధికారులు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు జైళ్ల శాఖ ఐజి రవికుమార్ ప్రొద్దుటూరు సబ్ జైలుకు వచ్చి ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో పరిశీలించారు. ప్రొద్దుటూరు సబ్ జైల్లో దొంగ పరార్ పై కడప జైలర్ అమర్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతున్నది. దొంగ పరారు సమయంలో విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ము గ్గురు సిబ్బందిపై ప్రభుత్వం సీరియస్ అయినట్లుగా తెలిసింది. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు కడప జైలర్ అమర్ పంపనున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముగ్గురు సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది వేచి చూడాల్సి ఉంది. జైలు నుంచి పరారైన దొంగ కోసం పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

## కోనేటిలో మృతదేహం లభ్యం

### అట్లూరు ఎస్సై రామకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)



హబీబుల్లా (36) ఎంతసేపటికి బయటకి రాకపోవడంతో నీటిలో మునిగిపోయినట్లు నిర్ధారించుకుని తోటి స్నేహితులు చరవాణి ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అట్లూరు ఎస్సై రామకృష్ణ హుటాహుటిన లంకమలకు చేరుకుని సాయంత్రం జోరు వర్షంలో గాలింపు చర్యలు చేపట్టి శుక్రవారం రాత్రి పొద్దు పోయేవరకు గాలించినా ఫలితం లేక వెను తిరిగి శనివారం ఉదయం ఫైర్, పోలీస్ సిబ్బంది కోనేటిలో గాలింపు చర్యలు చేపట్టగా గల్లంతయిన హబీబుల్లా మృతదేహం లభ్యమైంది అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.

## వల్లూరులో జింకపై కుక్కల దాడి

### గ్రామంలోకి వచ్చి ప్రాణాలు కోల్పోయిన జింక - జింకను స్వాధీనపరుచుకున్న ఫారెస్ట్ అధికారులు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో శనివారం ఉదయం అరుదైన ఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని గాంధీ బొమ్మ సమీపంలోకి ఓ జింక ఊహించని రీతిలో పరిగెత్తు కుంటూ వచ్చింది, గ్రామంలోని కుక్కలు ఆ జింకను వెంబడించి, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సమీపంలోని కంపచెట్ల వద్ద దాడి చేశాయి, స్థానికులు స్పందించేసరికి అప్పటికే జింక తీవ్రంగా గాయపడి మరణించింది, ఈ దృశ్యం గ్రామస్థులను కలచివేసింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫారెస్ట్ అధికారులు ఎఫ్డిఓ రమేష్, ఏబీవో ఉషలు గ్రామానికి చేరుకొని మృతి చెందిన జింకను స్వాధీనం చేసుకున్నారు, వల్లూరు లోని వెటర్నరీ హాస్పిటల్ లో పోస్టుమార్టం చేపించి అంత్యక్రియలు చేసినట్టు తెలిపారు.

## జాతికి ఆదర్శనీయం సర్దార్ డా. గౌతు లచ్చన్న

### జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప - మేజర్‌న్యూస్:** అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుడు.. సర్దార్ డా. గౌతు లచ్చన్న జాతికి ఆదర్శనీయం అని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం కడప కలెక్టర్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఆర్వో అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సర్దార్ డా. గౌతు లచ్చన్న చేసిన కృషి రాష్ట్రానికే కాకుండా యావత్ భారతావనికే ఆదర్శం అని చెప్పవచ్చున్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన త్యాగం, పోరాటస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు అయిన సర్దార్ డా. గౌతులచ్చన్న 1909 సంవత్సరంలో ఆగష్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు ఎనిమిదో సంతానంగా జన్మించారన్నారు. ఆయన తన చిన్న వయస్సులోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మరియు ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నారన్నారు. బెర్హంపూర్ మరియు రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో సహా అనేక ఖైదులను ఆయన అనుభవించారన్నారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు సలిపారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారన్నారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి 1940లో పలాసలో చారిత్రాత్మక అఖిల భారత కిసాన్ సభను నిర్వహించారన్నారు. మందరస తిరుగుబాటు సమయంలో అతను రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచి. రైతుల హక్కులను కాపాడటానికి అజ్ఞాతంలోకి వెళ్లి తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయులన్నారు. కార్మిక ఆందోళనలకు నాయకత్వం వహించారన్నారు. 1948లో మొట్టమొదటి ఆంధ్రా వెనుకబడిన తరగతుల సదస్సుకు అధ్యక్షత వహించారన్నారు. 1957లో ఓబీసీ జాబితాను హైకోర్టు కొట్టివేసినప్పుడు, దాని పునరుద్ధరణ కోసం అతను రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భారీ ఆందోళనకు నాయకత్వం వహించారన్నారు. 98 సంవత్సరాల వయసులో 2006 ఏప్రిల్ 19న విశాఖపట్నంలో ఆయన తుది శ్వాస విడిచారన్నారు. డిఆర్వో, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ డీసీవో ఉదయశ్రీ, జిల్లా కో.ఆపరేటివ్ అధికారి వెంకట సుబయ్య, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, విశ్రాంత బీసీ వెల్ఫర్ అధికారి వెంకట సుబ్బయ్య, పలు సంక్షేమ శాఖల అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ శనివారం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని ముద్దనూరు రోడ్డు నూతన బస్టాండ్ సమీపాన కొలువై ఉన్న శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయా స్తమాన గణపతి పూజ అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజ కైకర్యాల కార్యక్రమాల అనంతరం మహాలక్ష్మి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసం నాలుగవ శనివారం మహాలక్ష్మి అమ్మవారు కు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాకారునికి తోటి క్రీడాకారులు ఆర్థిక సహాయం



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేలు లోని దూదేకుల వీధికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు మౌలాలి (రైలు) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న తోటి క్రీడాకారుల మిత్రులు ఆయన ఆరోగ్యం పట్ల స్పందించి పట్టణానికి చెందిన లెజెండ్ క్రికెట్ టీం తరఫున శనివారం మౌలాలికి తమ వంతు బాధ్యతగా ఆరోగ్య సమస్య ఖర్చుల నిమిత్తమైఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తోటి క్రీడాకారులు మాట్లాడుతూ మౌలాలి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కొరకు బద్వేల్‌లోని క్రికెట్ క్రీడాకారులు తమ వంతు సహాయంగా కొంత నగదును అందించడం జరిగింది తెలిపారు. మౌలాలి ఆరోగ్యం బాగుపడి త్వరగా కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ తనపై ప్రేమతో క్రీడాకారులు అందించిన సహాయానికి ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని తెలిపారు. తనకు సహాయం అందించిన ప్రతి ఒక్క క్రీడాకారునికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంజన్న సన్నిధిలో బిటెక్ రవి దంపతులు విశేష పూజలు

### జడ్పీటీసీ మారెడ్డి లతాకు వేద పండితులు ఆశీస్సులు



**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో బీటెక్ రవి ఆయన సతీమణి జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డిలు కూటమి నాయకులు ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు ఆహ్వానం మేరకు నాలుగవ శనివారం శ్రవణమాసం సందర్భంగా శ్రీ గండి ఆంజనేయ స్వామి ఆలయంలో బీటెక్ రవి దంపతులను సాదరంగా ఆహ్వానించి దృశ్యాలువ గజమాలతో సత్కరించి విశేష పూజలు నిర్వహించి నూతనంగా గెలుపొందిన జడ్పిటిసి మారెడ్డి లతాకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి చీర తాంబూల ఫలాలు అందజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ శ్రావణమాసం శనివారం ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు అందుకొని స్వామి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని, గండి క్షేత్రంలో కొలువై ఉన్న మూలవిరాట్ విగ్రహాన్ని అతి తొందరలోనే భక్తులకు దర్శన భాగ్యం కలిగించేలా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మిగిలిన అరకొర పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతానని ఆలయ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నిర్వాహకులు భక్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలలో బిటెక్ రవి దంపతులు ప్రత్యేక పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కొలువై ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి వారి సతీమణి లతా రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వాన మేరకు బీటెక్ రవి దంపతులు హాజరు కాగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానాన్ని పలికి శ్రీకృష్ణ ఆలయంలో ప్రధాన అర్చకుడిచే వేదమంత్రోత్చారణతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ నిర్వాహకులతో బీటెక్ రవి పలు విషయాలు ముచ్చటిస్తూ కృష్ణాష్టమి పండుగ రోజు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఆలయ అభివృద్ధికి ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డిని అరెస్ట్ చేయాలి




**కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** బద్వేల్ సృజన పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి విద్యార్థి సంఘాల డిమాండ్ చేశారు. విద్యార్థినీల పట్ల కీచకుడిగా మారి, కామంతో కళ్ళు మూసుకుపోయిన ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి పై ఫోక్స్ చట్టం కింద అరెస్ట్ చేసి, బద్వేల్ సృజన పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, పీఎస్‌యు సుబ్బరాయుడు, ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్‌లు డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని పిడిఎస్‌యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇంతవరకు డిప్యూటీ డిఇఓ,డిఈఓ, పాఠశాల విద్యాశాఖ ఆర్జెడిలు స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. సృజన పాఠశాలలో కరస్పాండెంట్‌గా చెలామణి అవుతూ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులను పిలిపించుకుని వారికి మొబైల్‌లో నీలి చిత్రాలు చూపిస్తూ, లైంగిక దాడికి పాల్పడుతూ విద్యార్థులను వేధించేవారనీ, మద్యం సేవించి, సిగరేట్ త్రాగుతూ ఆ పొగను విద్యార్థులం ముఖంపై ఊదేవారన్నారు. విద్యార్థులను లైంగికంగా వేధిస్తూ, పాఠశాల ఆవరణంలో జరిగే విషయాలను బయటికి చెప్తే చంపేస్తానంటూ బెదిరిస్తున్న సృజన పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి పై పోక్స్ చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## నారా లోకేష్‌తో పుత్తా లక్ష్మిరెడ్డి భేటీ

**లక్ష్మిరెడ్డికీ యువగలం పాదయాత్ర పుస్తకం అందజేత**
**పులివెందులలో జడ్పీటీసీ ఉప ఎన్నికలు టిడిపి ఘనవిజయం**
**యువత భవిష్యత్తు మార్గదర్శకంపై లోకేష్‌తో చర్చించిన పుత్తా లక్ష్మిరెడ్డి**




**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను గౌరవపూర్వకంగా కలిసిన కమలాపురం యువ టీడీపీ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి, యువగళం పాదయాత్ర పై ఒక ప్రత్యేక పుస్తకాన్ని లక్ష్మిరెడ్డికీ అందజేసిన లోకేష్, ఈ సందర్భంగా యువత ఎదుగుదలపై, పార్టీ వ్యూహాలపై మరియు జిల్లాలో పార్టీ బలాన్ని మరింతగా పెంచే దిశగా పలు అంశాలపై చర్చించారు, కడప జిల్లాలో ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి ఘన విజయాన్ని సాధించడంపై ఇద్దరూ విశ్లేషణ జరిపారని సమాచారం, ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం, ప్రజల్లో మారుతున్న వాతావరణానికి నిదర్శనంగా పేర్కొనబడిందని పుత్తా లక్ష్మిరెడ్డి అని వ్యాఖ్యానిస్తూ, ఇది కడప జిల్లాలో పార్టీకి లభిస్తున్న విశేష ఆదరణకు నిదర్శనమన్నారు, యువతలో లోకేష్ పాదయాత్ర ద్వారా స్ఫూర్తి నింపబడింది అన్నారు.

## రహదారి భద్రత పై వాహనదారులకు అవగాహన



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వుల మేరకు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో శనివారం పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా ఎస్సైలు సిఐలు వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని పేర్కొన్నారు, వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగ పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, కారులో ప్రయాణించేవారు , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని డ్రైవర్ సేటు బెల్టును తప్పనిసరిగా పెట్టుకోవాలని, తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# వెల్లాలలోశ్రావణమాస వైభవం

### స్వామివారికిశంకుచక్రం తిరునామాలు





రాజుపాళెం, మేజర్‌న్యూస్: భక్తులకు నేత్రానందం కలిగించే శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వాముల వారికి శంకు చక్రం తిరునామాలను శ్రావణమాసంనాలుగవ శనివారం సమర్పించారు పెద్దముడియం మండలం పెద్ద పసుపుల గ్రామానికి చెందిన తల్లపు రెడ్డి కిషోర్ రెడ్డి(బాబు) లక్ష రూపాయలు విలువచేసే ఇత్తడి శంకు చక్రం తిరునామాలను రెండు జతలు తయారు చేయించి భక్తిశ్రద్ధలతో వెల్లాల దేవస్థానానికి అందజేశారు దేవస్థానం ఈవో కె.వి. రమణ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు నంద్యాలకు చెందినవెల్లాల బాబు సహకారంతో ఇక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి కాంట్రిబ్యూషన్ కింద దాతలు విరాళాలను అందజేశారు రాజుపాళెంమండలం గోపాయ పల్లె గ్రామానికి చెందిన సుంకు గారి విశ్వనాథరెడ్డి రూ1,00,000 (లక్ష రూపాయలు) అందజేశారు అదే గ్రామానికి చెందిన దుద్దేల ఆదినారాయణ రెడ్డి రూ.25000 వేలు గంగిరెడ్డి రామకృష్ణారెడ్డిరూ 25000 వేలు నంద్యాలకు చెందిన కందూరి సాంబమూర్తి రూ1,00,000(లక్ష రూపాయలు) ప్రకాశం జిల్లా కొమరోలు కు చెందిన డి దస్తగిరి భార్య సుబ్బమ్మ రూ50,000 వేలు అందించారు దాతలను స్వామివారి శేష వస్త్రం మెమొంటో తో సత్కరించారు శ్రావణమాసం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి గ్రామోత్సవం భక్తుల భజన సంకీర్తనల మధ్య వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేలు యోజకవర్గం పరిధి లోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి శ్రావణ మాస పూజా భిషేకాలను అంగరంగ వైభవంగా శని వారం నిర్వహించడం జరిగింది,స్వామి వారికి వెండి ఆభరణాలతో, పలు రకాల పుష్పలాతో ప్రత్యేక అలంకరణ కార్యక్ర ్మాన్ని చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తు లు కన్నుల పండుగ దర్శించుకున్నారు, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 23/08/2025 తేదీన శ్రావణ అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజభిషేకాలు అలాగే శాఖంబరి అలాకారంలో స్వామి దర్శనం లో ఉంటారు అన్ని ఈ అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల పూర్వజన్మ పాపకర్మలు పితృ శాపదోషాలు,అనారోగ్య సమస్యలు,తొలగి పోయి మనశ్శాంతి ఉంటుంది అని అలాగే అమావాస్య కంకణము,తాంబులం అంది స్తామన్నారు, అమావాస్య శ్రావణమాసంలో శనివారం అత్యధిక బలము అన్ని అమావాస్యకి నరసింహ స్వామిని పూజించడం వలన ధన ప్రాప్తి,ఋణ విము క్తి, కళ్యాణం, సంతానం ప్రాప్తి కలుగుతుందన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ పక్కాగా అమలు!

(మొదటి పేజీ తరువాయి)

చేసేం దుకు అన్ని శాఖలు కలిసి సమిష్టిగా పనిచేస్తాయని ప్రోటోకాల్ విషయంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలని ఆదేశించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు, ప్రజలకు జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారము తగిన సౌకర్యాలు కల్పిస్తూ ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకొని పండుగ వాతావరణం లో ఈ వేడుకలు జరుగుటకు ఏర్పాట్లు చేసి ఉన్నామని, ఈ సమయాన కడపకు చెందిన ఒక ప్రజా ప్రతినిధి వేడుకలు ప్రారంభమయిన ఒకటిన్నర గంట తరువాత అక్కడికి రావడం జరిగినదని, ప్రోటోకాల్ ప్రకారమే ఇక్కడ అన్ని చర్యలు తీసుకోవడం జరిగినదని, ఇతర ప్రజా ప్రతినిధుల కొరకు వేదిక ప్రక్కన విఐపి లు కూర్చొనుటకు గ్యాలరీని ఏర్పాటు చేయడం జరిగినదని, సదరు ప్రజాప్రతినిధి ఆలస్యంగా రావడము మరియు తాము ఆలస్యంగా వచ్చు విషయాన్నీ ముందస్తుగా అధికారులకు కనీసం వారి వ్యక్తిగత సహాయకుల వారి ద్వారా కూడా తెలియపరచ లేదని ప్రజలు, అధికారులు పాల్గొను కార్యక్రమం గనుక సదరు ప్రజా ప్రతినిధికి కేటాయించిన సీటు నందు ఇతరులు కూర్చోవటం గమనించిన జిల్లా రెవిన్యూ అధికారి మరియు ఇతర అధికారులు వెంటనే వారిని అక్కడ నుండి పంపించి సదరు ప్రజా ప్రతినిధి వారిని ఆహ్వానించడం జరిగినదని, అయినను సదరు ప్రజా ప్రతినిధి వారు అక్కడ కుర్చొనుటకు విముఖత వ్యక్తం చేసినందున వెంటనే ఆ ప్రజా ప్రతినిధి వారికి వేదికపై ప్రత్యేకంగా కుర్చీని సమకూర్చి ఆహ్వానించడం జరిగినదని. ముందుగానే వేదికపై సీటు వేయలేదని అసహనంగా ఉన్న ఆ ప్రజా ప్రతినిధి వారు వేదిక ప్రక్కన నిలబడి ఉండుట గమనించిన జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అదనపు మేజిస్ట్రేట్ వారు వేదిక పై ఆశీనులు కామని కోరినను వేదికపైకి రాకుండా అక్కడే నిలువబడి ఉన్నారని,తదుపరి స్వయముగా జిల్లా కలెక్టర్ వారు వేదికపైకి రావాలని సదరు ప్రతినిధిని ఆహ్వానించిననూ వేదికపైకి రాకుండా వెళ్ళడం జరిగిందని, ఈ సంఘటన పై ప్రోటోకాల్ విషయం లో ప్రజాప్రతినిధి కి జరిగిన అసౌకర్యమునకు చింతిస్తున్నామని రెవెన్యూ అధికారులు కలెక్టర్ కు వివరించారు..

**ప్రోటోకాల్ విషయంలో భవిష్యత్తు లో జాగ్రత్తగా ఉండాలి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రోటోకాల్ విషయంలో భవిష్యత్తు లో ఇటువంటి సంఘటన లు జరగకుండా అప్రమత్తతతో ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటివి పరిణామాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రోటోకాల్ మేరకు ప్రజా ప్రతినిధులను గౌరవించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఇకపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ సంఘాల విన్నపాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు.

**ఎమ్మెల్యే తీరు బాగోలేదు..**

స్వాతంత్ర్యదిన వేడుకల్లో వేదికపై తనకు కుర్చీవేయలేదని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని అధికారులు కూడా సీరియస్ గా తీసుకోవడంతో వివాదం ముదురుతోంది. జరిగిన ఘటనపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, కడప డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కడప జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని కోరారు. జరిగిన ఘటనను, ఎమ్మెల్యే తీరును వారు ఖండించారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ సమేత కళ్యాణ మహోత్సవం

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** కొండూరు, రెడ్డిపల్లి, అట్లూరు గ్రామాల మధ్య కొండ లో వెలసిన శ్రీ కొండ గోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం ఆధ్యంతం కన్నుల పండువగా సాగింది. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పా లతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువు దీర్చారు. అనంతరం ఆలయ పురోహితులు సురేష్ వర్మ స్వామి, రమేష్ వర్మ స్వామి ల నేతృత్వంలో స్వామి వారి కల్యాణ క్రతువును వేద వేదమంత్రోచ్చారణలతో కమనీయంగా జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి సతీమణి విజయ లలిత, బోవిల్ల వేణుగోపాల్ రెడ్డి,పొన్నవోలు సులోచన, పొన్నవోలు సాంబశివారెడ్డి, బోవిల్ల. జయ కృష్ణారెడ్డి , బోవిల్ల. గోపి కృష్ణారెడ్డి.పాలకొండు రాజగోపాల్ రెడ్డి (రిటైర్డ్ ఉపాధ్యాయుడు)ల తో పాటు కడప, ఒంటిమిట్ట ,సిద్ధవటం, బద్వేల్ పట్టణ నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### పుత్తా ఆధ్వర్యంలో హోమాలు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** అనాది నుండి సంస్కృతి సంప్రదా యాలతో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, శనివారం కమలాపురం నగర పంచాయతి పరిధిలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న శ్రీ రాధాకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి, ఆలయ వ్యవస్థాపకులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆయన తనయుడు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరిగాయి, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు, ఉదయం నుండి పుత్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో రాధా కృష్ణులకు ప్రత్యేక అలంకరణ పూజలు హోమాలు ఘనంగా నిర్వహించారు, పుత్తా నరసింహారెడ్డి ఆయన సతీమణి సరళమ్మ, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సతీమణి చైతన్య రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు, శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు, ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను తిలకించారు, ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు, సాయంత్రం ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం అలరించింది విజేతలకు బహుమతులు అందించారు, మూడేళ్ల చిన్నారుల గోపికలు శ్రీకృష్ణుని వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి, ఈ ఉత్సవాల్లో టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, ఖాదర్బాషా, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, జంపాల నరసింహారెడ్డి, మల్లేశ్వర రాయల్ ప్రసాద్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## భక్తుల పారవశ్యం...

### శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** అతి పురాతనఅర్కటవేముల గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి సం దర్భంగా స్వామివారి కల్యాణాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ఆవరణంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహా లను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి కల్యాణాన్ని నిర్వహించారు అర్చకుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ దీవెరీలతో శ్రీ వేణుగోపాల స్వా మి కళ్యాణం కమనీయంగా సాగింది పెద్ద ఎత్తున మహిళలు ఈ కళ్యాణోత్స వంలో పాల్గొని తరించారు భక్తజనంభక్తి పారవశ్యంతో పులకించిపోయారు కళ్యాణోత్సవం అనంతరం ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు సాయంత్రం వేడుకగా సతీసమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ వీరాంజనేయ స్వామివార్ల గ్రామోత్సవం జరిగింది టం గుటూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మదన గోపాల స్వామి మహాలక్ష్మి అమ్మవారు క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి కృష్ణా ష్టమి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి ఈ రెండు ఆలయాల్లో స్వామివారి విగ్రహం పడమటి వైపుకు ఉండడం విశేషం చరిత్ర ఆధారంగా అర్జునుడి ముని మనవడు పరీక్షిత్ మహారాజు ఈ ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ట చేసినట్లుగా పూర్వ పెద్దలు ఇక్కడిశాసనాలు తెలుపుతున్నాయి.

## బద్వేల్ పట్టణంలో విస్తృతంగా మోటార్ వాహనాలు తనిఖీలు

**వాహనదారుడు వాహనాలకు సంబంధించిన పత్రాలతో ప్రయాణించాలి**
**అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో విస్తృతంగా మోటార్ వాహనాలు ను అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలోతనిఖీలు నిర్వహించారు. శనివారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ, కొండారెడ్డి లు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు, వాహనదారులను ఉద్దేశించి కార్బన్ ఎస్ఐ సత్యనారాయణ కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన పత్రాలతో ప్రయాణించాలి అని అదేవిధంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు, ప్రతి వాహనదారుడు వాహనాలు సంబంధించిన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలని తెలియజేశారు, వాహనదారుడు వాహనాలలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాలని ఇతరులకు ట్రాఫిక్ అంతరాయానికి ఇబ్బందులకు గురి చేయకుండా వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు వాహ నాలు తనిఖీలో భాగంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడం తోపలువురి వాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మాజీ మంత్రి అంజద్ భాషా**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని స్వగ్రామం నిడిజీవ్వి కి వెళ్లి వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ సభ్యులు తమ్మశెట్టి బాలయ్య, మండల ఉపాధ్యక్షుడు మల్లు వెంకట మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు జయరామక్రిష్ణ రెడ్డి, సాంబ శివారెడ్డి, మాడిశెట్టి శివ, ఓబుళరెడ్డిలు ఇతరులు పాల్గొన్నారు.

## రత్నాచల ఆంజనేయునికి విశేష పూజలు

**భక్తులతో సందడి నెలకున్న కదిరి ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయం**
**కోలాటాలతో ఆకట్టుకున్న ఆలయ ప్రాంగణం**



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన రత్నాచల ఆంజనేయస్వామి ఆలయం లో నాలుగవ శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి అర్చకులు మురళీధర్ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, ఆకు పూజ కార్యక్రమం, సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తుల ఆధ్వర్యంలో నాలుగవ శనివారం రోజు అన్న ప్రసాద కణం కింద కొట్టాలపల్లి గ్రామస్తులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రానున్న ఐదవ శనివారం కూడా వివిధ భజన కోలాట కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అన్నదాన కార్య క్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు స్వర్గీయులు రమణ ఫ్యామిలీ కుటుంబ సభ్యులు వేముల మండలంలోని కణం పల్లె కొట్టాల పలు గ్రామాల నుంచి అనంతపురం జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## కామనూరు గోశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కామనూరు గ్రామంలో వున్న శ్రీ ప్రసన్న వేణుగోపాల మాధవ గోసంరక్షణ శాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, పట్టణానికి చెందిన వంకదారి వీరభద్రయ్య కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహిళల కోలాట నృత్య ప్రదర్శన పోటీలను నిర్వహించగా, ప్రొద్దుటూరు శ్రీ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న శ్రీ వాసవి కోలాట బృందం వారు పాల్గొని ప్రథమ బహుమతి 12,500 ప్రైజ్ మనీ అందుకున్నారు.

# శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం

### అనంతగిరి క్షేత్రంలో నేత్రపర్వంగా శ్రీ రుక్మిణిదేవి





**బద్వేలు. మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలోని తెలుగు గంగ కాలనీ సమీపంలో వెలసియున్న శ్రీ అనంతగిరి క్షేత్రం నందు శ్రీకృష్ణ గీతామందిరం ప్రాంగణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భముగా కృష్ణాష్టమి వేడుకలు లను తెల్లవారు జామునండి ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోవిళ్ల సుబ్బారెడ్డి,సెక్రటరీ, బోవిల్ల నందగోపాల్ రెడ్డి, క్యాషియర్స్ చెన్ను పల్లె రమణారెడ్డి, గోనుగుంట వెంకట సుబ్బా రెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని మౌనానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ స్వామివారి సన్నిధిలో వేకువ జాము నుండి సుప్రభాత సేవ, అభిషేకం, శాశ్విత సభ్యుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం గణపతి హోమం, శ్రీ సూక్తం,పురుష సూక్తం,రుద్ర హోమం, నవగ్రహ హోమం స్వామివారికి నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తుల నడుమ రుక్మిణీదేవి – శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం పర్వముగా అంగరంగ వైభవంగా వేద పండితుల తో ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కార్యక్రమం అనంతరం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. పారాయణం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చకులు పసుపుల నరహరి, పసుపుల విష్ణు, ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య రిటైర్డ్ సూపర్డెంట్ ఎస్ బి వి ఆర్ కాలేజ్, కమిటీ ప్రెసిడెంట్ బోవిల్ల సుబ్బారెడ్డి రిటైర్డ్ తెలుగు పండిట్, సెక్రటరీ బోవిల్లా నందగోపాల్ రెడ్డి,ట్రెజరీ క్యాషియర్ చెన్నుపల్లి రమణారెడ్డి గోనుగుంట వెంకట సుబ్బారెడ్డి, బేరం రామలక్ష్మారెడ్డి ధనమ్మ,బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి కుడమలచిన్నపరెడ్డి లక్ష్మీదేవి, బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి,భోగపత్తినదశరధ రామయ్య పూజారి సుబ్బమ్మ,మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గంగసాని సాంబశివారెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదుపరులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వైభవానికి ముఖ్య అతిథులుగా శ్రీ వైష్ణవి పాఠశాల ఫౌండర్ ఆర్. వి. రామానుజులు, పాఠశాల కరస్పాండెంట్ డా,,ఆర్. వి. రామకృష్ణ మరియు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామానుజులు మాట్లాడుతూ హిందూ ధర్మం ప్రకారం శ్రీ కృష్ణ ఒక గొప్ప మహాపురుషుడు మరియు ఆరాధ్య దైవం ఈయన ఆధర్మపరులైన రాక్షసులను సంహరించి ధర్మాన్ని నిలబెట్టాడు. కావున ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడవాలి అని తెలిపారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్. వి. రామకృష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఒక గొప్ప మానవ అవతారం అని, అనేక రాక్షసులను చంపడానికి వచ్చిన శ్రీకృష్ణ అవతారం అని తెలిపి, అలాగే ఈ పాఠశాలలో అనేక పండుగలను( కుల మతాలకు అతీతంగా) నిర్వహించి విద్యార్థులకు అవగాహన పరచడం ఎంతో సంతోషం అన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ, భగవద్గీత శ్రీకృష్ణుడు మనకు ప్రసాదించిన ఒక అద్భుత గ్రంథం దాని నుండి అనేక విషయాలు తెలుసుకోవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లలకు శ్రీ కృష్ణ మరియు గోపికల వేషాలు వేయించి ఉట్టికుండను కొట్టించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నమిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని శ్రీకృష్ణుని భక్తి చాటుకున్నారు.

# రిటైర్డ్ టీచర్ ఇరికిరెడ్డి గంగిరెడ్డి స్మారకార్థం దివ్యాంగులకు బ్లాంకెట్స్, స్కూల్ బ్యాగ్స్ వితరణ

### "ఉత్తమ ఉపాధ్యాయుడు ఇరికిరెడ్డి గంగిరెడ్డి చిరస్మరణీయుడు"
### – విశ్రాంత అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం చవ్వారిపల్లె మారుమూల గ్రామం నుండి వచ్చి, 60వ దశకంలో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, అప్పట్లోనే బిఈడి పూర్తిచేసి, ఉపాధ్యాయుడిగా సింహాద్రిపురం, మురారిచింతల, కోమన్నూతల, పాయసంపల్లె, చిలమకూరు, వేల్పుల తదితర ప్రాంతాల స్కూళ్లలో హెడ్మాస్టర్ గా, మారుమూల గ్రామాలలో ఆర్ఎంపి డాక్టర్ గా ఉచిత వైద్యసేవలు అందించి, అందరి హృదయాలలో చిరస్మరణీయమైన స్థానం పొందిన గంగిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, డాక్టర్ ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డి తదితరులు ప్రతియేటా దివ్యాంగులకు సహాయసేవా కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని, వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్టు విశ్రాంత డిగ్రీకళాశాల అధ్యాపకుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని ముద్దనూరురోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివంగత ఇరికిరెడ్డి గంగిరెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకొని, వారి కుమారుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రశేఖర్ రెడ్డి గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘననివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రఘునాథరెడ్డి సమకూర్చిన బ్లాంకెట్స్, స్కూలు బ్యాగులను మాధ్యమిక భవిత కేంద్రంలో చదువుకుంటున్న మానసిక వికలాంగులైన విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు చంద్రశేఖరరెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆయన కుమారుడు డాక్టర్ ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డి, వికలాంగుల సంఘం కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రామదూత హనుమంతునికి ప్రత్యేక పూజలు

### ప్రత్యేక అలంకారంలో ఆంజనేయస్వామి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రామదూత హనుమంతునికిబి నాలుగవ శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమా లో ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం ప్రత్యేక అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మూడవ శ్రావణమాస శనివారం ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, కొన్ని సంవత్సరాల నుండి కొలువై ఉన్న ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం ఎంతో నమ్మకముతో విశేష పూజలు నైవేద్యాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి సి.జి.సి మెడల్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను నారాయణరెడ్డి వీరమ్మ కుమారుడు రమణారెడ్డి ఉన్నారు పాకిస్థాన్కు చిక్కుకున్న మన దేశ జాలర్లను 2024 నవంబర్లో భారత నేవీ సిబ్బంది సాహసోపేతంగా రక్షించిన విషయం తెలిసిందే. ఆ నేవీ దళంలో కడప జిల్లా కలసపాడు మండలం కొండపేటకు చెందిన పాలకొలను నారాయణరెడ్డి, వీరమ్మ కుమారుడు రమణారెడ్డి ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము స్వాతంత్ర్య సందర్భంగా దినోత్సవం సిజిసి (కన్స్పెసుయస్ గాళ్ళంటరీ క్రాస్) మెడల్ అందించాలని ఆదేశించారు. సాధారణ పేద కుటుంబంలో జన్మించి దేశ సేవలో మంచి పేరు సంపాదించిన రమణారెడ్డిని పలువురు అభినందించారు.. మన జిల్లా వాసి ప్రాణాలు పణంగా పెట్టి మస్తకారుల కుటుంబాలను కాపాడడం అభినందనీయమన్నారు. సంబంధిత ఉన్నత అధికారుల చేతులమీదుగా మెడల్ అందుకొనున్నారు..

# దువ్వూరులో 32.6మీ. మీ వర్షం

**– వర్షంతో కొన్ని పంటలకు నష్టం కొన్ని పంటలకు ఉపయోగం**



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** దువ్వూరుమండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం 8గంటల నుంచి భారీ వర్షం కురవడంతో మండలంలో రైతులు సాగు చేసిన కొన్ని పంటలకు ఉపయోగం కలుగుతుందని, కొన్ని పంటలకు నష్టం వస్తుందని రైతులు అంటున్నారు.. అధికారుల లెక్కల ప్రకారం మండలంలో 32.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కొన్ని గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, మినుము, పత్తి, ఉల్లి , కాకర, తదితర పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు,అరటి, వరి పంటలకు ఉపయోగం ఉంటుందని రైతులు తెలియజేస్తున్నారు.

# యర్రగుంట్లలో ఈ నెల 18న ఉచిత గుండె వైద్య శిబిరం




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో వేంపల్లి రోడ్డులో ఉన్న సాయి కృపా మెడికల్స్ ఆర్ఎంపి వైద్యులు ఉల్లికళ్ళ నారాయణ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఈ నెల 18న నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుకు కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపురం వారిచే నిర్వహించబడును. ఈ క్యాంపు నందు (జి.ఆర్.బి.ఎస్), (బి.పి) (ఇ.సి.జి), (2డి ఎకో) ఉచితంగా చూడబడును. వీటి విలువ సుమారు రూ.2000 నుంచి రూ. 3000 వరకు ఉంటుంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2.గంటల వరకు ఈ క్యాంపు నిర్వహించును. ఈ క్యాంప్ నందు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్న వారు సంప్రదించగలరు. గుండెనొప్పి , చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగటం, చేతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవటం, కాళ్లు వాపు రావటం ,చమటలు పట్టడం, వంటి సమస్యలకు ఈ క్యాంపులో చూడబడును. ఎర్రగుంట్ల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం ఆర్ఎంపీ వైద్యులు ఉల్లికళ్ళ నారాయణ తెలిపారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**కమనీయంగా రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి కళ్యాణం**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం వేణుగోపాలస్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి కళ్యాణం కమనీయంగా ఆలయ ప్రధాన అర్చకురచే నిర్వహించగా భక్తులు స్వామివారి కళ్యాణం వీక్షించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. సాయంకాల సమయంలో మైదుకూరు కళాకారులతో కోలాటం, దుగ్గుపల్లి వారిచే చెక్కభజన, నంద్యాలపల్లి వారిచే భజన కార్యక్రమాల మధ్య వేణుగోపాల స్వామి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పై స్వామి వారి కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీకృష్ణాలయంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పాల్గొన్నారు. శనివారం ఎమ్మెల్సీ కృష్ణ భగవానుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయంలో శ్రీకృష్ణాలయ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సంఘ సమావేశంలో పాల్గొని యాదవులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ తెలిపారు. యాదవ వైద్యులు డా.నాగార్జున, డా.సత్య రంగయ్యల తో పలువురు వైద్యులను మెమెంటో.తిరుమల ప్రసాదాన్ని అందచేశారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు డి.ఎ మరియు మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి

### ఏపీటీఎఫ్ రీజియన్ డిమాండ్




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు జరుగు సమావేశంలో స్టేట్ కౌన్సిలర్ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు డి. ఎ లను జాప్యం లేకుండా వెంటనే ప్రకటించాలని తెలిపారు.జిల్లా కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ మధ్యంతర భృతి ప్రకటించకుండా ప్రభుత్వం కాలయాపన చెయ్యడం సరికాదని, 30% ఐ ఆర్ ఇవ్వాలని కోరారు. ఎస్. ఏ సత్తార్ మాట్లాడుతూ అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 2022 నుండి ఈ ఎల్ బకాయిలు ఇంత వరకు జమ కాలేదని తెలిపారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుబ్బయ్య, అన్వర్ భాష, సుబ్బారెడ్డి,సీతారామిరెడ్డి, గురివిరెడ్డి, శేషారెడ్డిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని కలిసిన బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం చైర్మన్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం చైర్మన్ గా ఎన్నికైన చిన్న సుబ్బారావు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ పంగా గురివిరెడ్డి, భూపాలం నాగరాజారావు, శ్రీనివాసులు, గుబ్బ వెంకటేశ్వర్లు, చిత్రాల నాగరాజా, జడల వెంకటయ్య, కొండపల్లి సాయికుమార్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల కేంద్రంలోని శ్రీకృష్ణ మందిరంలో శనివారం మద్ భగవద్గీత సత్సంగ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ శ్రీకృష్ణునికి అభిషేకం, అష్టోత్తరం, భగవద్గీత పారాయణం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.సుదర్శన్, గౌరవాధ్యక్షుడు మలిపెద్దు నాగరాజా, ప్రధాన కార్యదర్శి జె.నారాయణ, వాసవీ మహిళా మండలి అధ్యక్షురాలు టి.సత్యవతమ్మ, గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

# రామన్నతలపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని రామన్నతులపల్లి గ్రామంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీకృష్ణుని విగ్రహానికి అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగావేడుక సందర్భంగా చిన్నపిల్లలతో వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో శ్రీకృష్ణుని వేషధారణతో కనిపించారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ పెద్ద సంఖ్యలో ఉట్టికొట్టేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే సాయంత్రం నాలుగు గంటలకు గ్రామోత్సవంలో భాగంగా ఆ గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట స్వామికి కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. అలాగే గ్రామోత్సవం లో భాగంగా కట్టెల కోలన్న కార్యక్రమం భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గండి ఉత్సవాల్లో వాలంటీర్లు కీలక పాత్ర

## – అభినందించిన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అంగరంగ వైభవంగా జరుగుతున్న గండి శ్రీవీరాంజనేయ స్వామి శ్రావణమాస ఉత్సవాల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 8,13 విభాగాల విద్యా వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. భక్తుల ప్రవేశం, నిష్క్రమణ మార్గాల క్రమబద్ధీకరణ, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు ప్రత్యేక సహాయ అందించారు. క్యూలైన్లలో శ్రద్ధగా మార్గనిర్దేశం వంటివి నిర్వర్తించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా, బధ్రత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణ సేవలందించారు. భక్తులకు తాగునీరు, వైద్య సాయం వంటి ప్రాథమిక సదుపాయాల సమాచారం అందించడం, ప్రత్యేక అవసరాల భక్తులకు సహాయం తదితర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరి సేవల పట్ల ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అభినందించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శివాలయం వీధిలోని శ్రీ కృష్ణాలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందకు వచ్చిన భక్తులతో ఉదయం నుంచి ఆలయంలో సందడి నెలకొంది. తెల్లవారు జామున వేణుగోపాలస్వామికి పంచామృతాభిషేకం, గో క్షీరాభిషేకం నిర్వహించి నూతన పట్టువస్త్రాలు, వెండి కవచాలు, రంగురంగుల పూలదండలు, గజమాలలతో అలం కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి కాయా కర్పూరాలను నైవేద్యంగా సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రార్థించారు. మధ్యా హ్నం పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టికొట్టు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, సుందరంగా రూపొందించిన రథం పై కొలువుదీర్చి డప్పువాయిద్యాలు, చక్కభజన, కోలాటం, బాణ సంచా పేళుల్ల మధ్య వేడుకగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి రాచగొల్ల వెంకటరమణ యాదవ్, కోశాధికారి రామబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్, యాదవ ప్రముఖుల పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన మాట మార్చి ఏమార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## – వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన మాట మార్చి ఏమార్చారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పేదలంటే చులకనభావం వుందని, అందుకోసమే ఆయన ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు లాంటి 3 రకాల బస్సు సర్వీసులలో మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని ఆరోపించారు. ఈ పథకాన్ని అమలు చేయడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. ప్రొద్దుటూరు నుండి మహిళలు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లాలంటే ఉదయం 6 గంటలకు వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్ సర్వీస్ లో వెళ్లడం లేని పక్షంలో బస్సులు మారుతూ వెళ్లడమే శరణ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఈ పథకం కోసం నూతన బస్సులు కేటాయించ లేదన్నారు. ఈ పథకం క్రింద ప్రొద్దుటూరు మహిళలకు ఒక్కొక్కరికీ రోజుకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం 5 రూపాయలే అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూ ప్రజలకు కేవలం తక్కువ మొత్తం ఇచ్చి నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు




విపరీతంగా పెంచి అధికంగా వారి నుండి దోచుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అంతరాష్ట్ర సర్వీసులతో సహా అన్ని సర్వీసులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో శాంతియుత నిరసన చేస్తామన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా కృష్ణాష్టమి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ప్రొద్దుటూరు, కొండపేట చెన్నూరు, మైదుకూరు, జమ్మలమడుగు మరియు చుట్టుపక్కల గల జిల్లా వాసులందరూ కూడా పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా 40 వేల మందికి ప్రసాదం, కృష్ణ బలరాముల దర్శనానంతరం వెన్న లడ్డు ప్రసాదం మరియు సంపూర్ణ అన్న ప్రసాదానికి ఏర్పాటు చేశారు. కృష్ణ బలరాములకు నైవేద్యంలో భాగంగా108 రకాల వంటకాలను సమర్పించారు. శంఖాభిషేకం పుష్పాభిషేకం కూడా నిర్వహించారు. భగవద్గీత భాగవతం ఉపన్యాసంతో పాటు కంస వధ నాటక ప్రదర్శన జరిగింది.



# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## – బిటెక్ రవి సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి

## – జడ్పీటీసీ లతారెడ్డిని ఘన సన్మానం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి అన్నారు. శనివారం టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డిని తెలంగాణ వలి కుటుంబ సభ్యులు కలిసి శాలువ కప్పి ఘనం గా సన్మానించారు. జడ్పీటీసీగా గెలుపొందిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమం, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గ ప్రజల సమస్యల పరి ష్కారానికి ఇంచార్జి బిటెక్ రవి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అంతే కాకు ండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు సారధ్యంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలన పట్ల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక అని రోటరీ క్లబ్ అనుబంధ సంస్థల అధ్యక్షులు పేర్కొన్నారు. స్థానిక శివాలయం సెంటర్లోని పుట్టపర్తి సర్కిల్ ఆవరణంలో మరియు రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ఆవరణంలో రోటరీ క్లబ్ రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ప్రొద్దుటూరు సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోటరీ సంస్థళ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కోట శివకుమార్, తిరుపతయ్య, బి భారతి లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన మరియు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక అని దేశ ప్రజలందరూ కుల మత ప్రాంత భాష భేదం లేకుండా ఐకమత్యంతో సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని శాంతియుత సహజీవనంతో దేశ అభివృద్ధికి పాటుపడాలని గత వైభవ భారతి నిర్మాణానికి కంకణ బద్ధులై సమైక్యతా భావనతో దీక్ష తత్పరతలతో కృషి చేస్తూ ముందుకు సాగాలని స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో భారతదేశాన్ని జగద్గురువుగా ఆవిష్కరింపజేసే కార్యములో మనమందరము భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భరతమాత ముద్దుబిడ్డలందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు షేక్ బాబా ఎంవీ ఎన్ ప్రభు వెంకట రాజు శ్రీమతి కే సాయి ప్రీతి పి డి జిలు ఎం వి ఎన్ ప్రభు డాక్టర్ సాధు గోపాలకృష్ణ దొంతు బాలాజీ జి రామకృష్ణ బి జాకీర్ అహ్మద్ ఎం సూర్యనారాయణ రెడ్డి ఎండి అయుబ్ ఖాన్ కే మల్లికార్జున ఎస్ రాంప్రసాద్ రెడ్డి కే రవికుమార్ రెడ్డి వెంకటేశ్వర ప్రసాద్ కే రాజకుమార్ రవికుమార్ వంకదార నరసింహారావు తిరుమల బాల సూర్యరావు ఖాదర్ భాషా డాక్టర్ హరీష్ కుమార్ ఫిజియోథెరపిస్ట్ సత్య ప్రవీణ్ తుకారం ముడియం జగదీష్ బచ్చు కిరణ్ కుమార్ తల్లం సూర్యనారాయణ అవ్వరు శ్రీనివాసులు వరదరాజులు సురేంద్రనాథ్ రెడ్డి అనురాధ మణి కృప ఉషారాణి మణిశయన కళ్యాణి సునంద రాజ్యలక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రజాస్వామ్యంపై మాట్లాడటం విడ్డూరం

## – మాజీ టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రజాస్వామ్యం పై మాట్లాడటం విడ్డూరంగా వుందని మాజీ టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఈ విషయమై విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా వైసీపీకి పోలీసులకు యుద్ధమన్నారు, తర్వాత ఈవీఎంలా బ్యాలెట్ పేపర్ లా అంటే బ్యాలెట్ పేపర్లు అయితే మేము 3000 ఓట్లతో గెలుస్తామన్నారు, మరి ఇప్పుడేమైందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం గురించి , జాతిపిత మహాత్మా గాంధీ గురించి మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదన్నారు. గతంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చినప్పుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల అందరి ఇళ్ల వద్ద పోలీసులను పెట్టిన విషయం రాచమల్లు మరిచారా అన్నారు. 175 సీట్లల్లో రాష్ట్రంలో వైసీపీకి వచ్చింది 11 సీట్లు అదే పర్సంటేజీ ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికలలో కూడా వచ్చాయని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తామని లక్షల లక్షల తీసుకుంది మరిచిపోయావా అని ప్రశ్నించారు. తనను అరెస్టు చేసినప్పుడు సీఐ ఇబ్రహీం కు అర్ధరాత్రి 2:50 గంటల నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేశావో మర్చిపోయావా అన్నారు. తమ టిడిపి నేత బీటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేసి దారుణంగా కొట్టి జైలుకు తీసుకొచ్చారే మర్చిపోయారా అన్నారు. అంగళ్ళ వద్ద జరిగిన ఘర్షణ విషయంలో అక్కడ లేని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిని అరెస్టు చేయించాలని




చూశారని వివరించారు. ప్రొద్దుటూరులో పోలీసులను అడ్డం పెట్టుకుని నువ్వు చేసిన దందా ప్రజలందరికీ తెలుసని తెలిపారు. పోలీసులకు పోస్ట్ మెన్ ఉద్యోగాలు ఇస్తానని రాచమల్లు మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రాచమల్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గురించి అనవసరమైన మాటలు మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని తెలిపారు.

# అంటువ్యాధులు ప్రబలకుండ చర్యలు చేపట్టాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో అనేక వార్డుల్లో మురుగునీటి నిల్వదు ఉండటం వలన విష జ్వరాలు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ అధికారులు వైద్య సిబ్బంది తగు చర్యలు తీసుకొని అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు జి శివకుమార్ అధికారులను పత్రికా ముఖంగా కోరారు,శనివారం మైదుకూరు నందు సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శి షరీఫ్‌తో కలిసి పాల్గొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలో ప్రధానంగా ఇందిరమ్మ నగర్, వెంకటసుబ్బయ్య కాలనీ, జోసఫ్ పేట, శాంతినగర్, అరుంధతి నగర్,వినా విజయరామరాజు కాలనీ, సుందరయ్య నగర్, గాంధీనగర్, కాలువకట్ట తదితర కాలనీలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మురుగునీరు వర్షపు నీరు నిల్వలు ఉన్నాయని వీటి కారణంగా దోమలు వ్యాప్తి చెంది అనేక అంటూ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశము ఉన్నందున మున్సిపల్ అధికారులు వైద్యాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.మురికి గుంటలను అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిశుభ్రం చేయాలని జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. మున్సిపాలిటీలో టౌన్ జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేనందున అదనంగా కార్మికులను తీసుకొని అపరిశుభ్రత ప్రాంతాలపైన దృష్టి పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇమామ్, నాయకులు రవి లక్ష్మీదేవి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి పాఠశాలలో కృష్ణాష్టమి ఉత్సవాలు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ గురు మోహన్, భాస్కర్ స్కూల్ హెడ్మాస్టర్ బాల ఓబయ్య మరియు ముఖ్యఅతిథిగా ఎంఈఓ కొనిశెట్టి పాల్గొన్నారు. ఈ వేడుకలు సందర్భంగా విద్యార్థులు పాటలతో నృత్యాలతో అలరించారు. పాఠశాల యాజమాన్యం ఎంఈఓను పూలమాల శాలువాలతో సత్కరించారు. పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎంఈఓ తెలిపారు. కరస్పాండెంట్ మోహన్ మాట్లాడుతూ కృష్ణాష్టమి గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం ఏర్పాటు



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** శ్రీగండి వీరాంజనేయ స్వామి శ్రావణమాస మహొత్సవాలకు విచ్చేయు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. 4వ శ్రావణ మాస శనివారం సందర్భంగా మండలంలోని నాగులగుట్టపల్లి శివారులోని ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు చిన్నమోరయ్యపల్లి గ్రామానికి చెందిన దాత నీలం వెంకటరెడ్డి, రామలక్షుమ్మ, వీరి కుటుంబ సభ్యులు దాదాపు 2 వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే దేవస్థానంలో శనివారం ఉదయం నుంచి తాళంభజన, వాల్మీకి రామాయణం పారాయణం చేశారు. శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే భక్తుల కోసం దశరథ మహారాజు స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు చలపతిరెడ్డి, మహేష్ రెడ్డి, ఆలయ ధర్మకర్త సోము రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య, కువైట్ సిద్దయ్య, సోము పెద్ద సిద్దయ్య, మేడిశెట్టి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# గండి శ్రీ ఆంజనేయస్వామి దర్శనానికి పాదయాత్ర

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొటిమేర రాము



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన జనసేన నాయకులు. నాలుగవ శ్రావణ శనివారం సందర్భంగా గండి శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనానికి ఏఎంసి డైరెక్టర్ మొటిమేర రాము సిద్దు ఆధ్వర్యంలో శనివారం ఉదయం పాదయాత్రగా వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసాలలో శ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడం ఎంతో పుణ్య కార్యక్రమం అన్నారు ఈ గండి క్షేత్రానికి కి ఎంతో చరిత్ర ఉందని శ్రీరామచంద్రుడు సీతమ్మ కోసం వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో గండి క్షేత్రంలో రాత్రి బస చేశారని ఆ సందర్భంలో శ్రీరామచంద్రుడు తన వద్ద ఉన్న బాణముతో సీతమ్మ జాడ కనిపెట్టడంలో సహకరించిన ఆంజనేయ స్వామిని రూపాని తెల్లవారే లోపు మొలిచారని చరిత్ర చెబుతుందన్నారు అనంతరం వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఓ శిల్పి ఆయన చిటికెన వేలు లేకున్నా ఉండడంతో చిటికెన వేలు మలిచేందుకు మొలతో కొట్టగా రక్తం కారిందన్న విషయాన్ని కూడా చరిత్ర చెబుతుందన్నారు అంతటి చరిత్ర కలిగిన ఈ గండి ఆలయంలో ఆంజనేయస్వామి దర్శనానికి వెళుతున్నామన్నారు ఈ శ్రావణ మాసాలు వీరాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారి దర్శనానికి పాదయాత్రగా వెళ్లడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు అదేవిధంగా ఏపీ డిప్యూటీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ రెండో తేదీన నిర్వహిస్తున్నామని ఈ శ్రావణ మాసాల నుంచి డిప్యూటీ సీఎం మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు అవరోదించాలని ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గండి వీరాంజనేయ స్వామిని ప్రార్థించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో . జన సైనికులు కుమార్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి. సురేంద్ర. అసిఫ్ సిసింద్రీ. సుమన్. తేజ. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్దయ్య గారి మఠంలో కృష్ణాష్టమి వేడుకలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండలంలోని ముడుమాల పంచాయతీలో ఉన్న శ్రీ సిద్దయ్య గారి మఠం సమీపంలో శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం నుంచి పలు సాంస్కృత కార్యక్రమాలు జరిగాయి . మధ్యాహ్నం వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం మండల యువనాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, టిడిపి మండల నాయకులు పూజా శివ యాదవ్, నారాయణ యాదవ్, ఆది బోయిన రమణయ్య యాదవ్, మల్లెపల్లి సర్పంచ్ లక్ష్మి దేవి , కాజీపేట సహకార సంఘం అధ్యక్షుడు హరినాథ రెడ్డి, శెట్టివారిపల్లె నాయకుడు శివశంకర్ రెడ్డిలు కృష్ణాష్టమి లో వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

## – వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కల్పించారు. శనివారం పట్టణంలో పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహన పత్రాలు, తమ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. లేని పక్షంలో జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ సర్వీస్ బస్సులను నడపండి

## మడగలం ప్రసాద్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నగర హోదా కలిగిన అన్ని ప్రాంతాలలో టౌన్ సర్వీస్ బస్సులు నడుపుతున్నారని, కడప నగరంలో కూడ టౌన్ సర్వీస్ బస్సులను నడపాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు. శనివారం ఆర్ సి పి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ,రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న కడప నగరంలో టౌన్ సర్వీస్ బస్సులు లేకపోవడం ఎంతో విచారకరమని అన్నారు. నగర వ్యాప్తంగా నాలుగు లక్షలకు పైబడి జనాభా ఉన్నారని మీరు విద్య, ఉపాధి, వైద్యం తదితర అత్యవసరమైన పనుల నిమిత్తం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రయాణం చేయాల్సి ఉందని, ఇలాంటి పరిస్థితులలో టౌన్ సర్వీస్ బస్సులు నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆయన అన్నారు. ఆర్టీసీ బస్టాండు ఇతర బస్ స్టాప్ నందు ప్రయాణికులు ఎక్కుతూ, దిగుతున్న సమయాల్లో దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని, సెల్ ఫోన్లు, విలువైన బంగారు ఆభరణాలు, పర్సులు, డబ్బులు తదితరమైనవాటిని దొంగలు సునాయాసంగా దొంగలిస్తున్నారని రవాణా మంత్రి మండిపల్లి చెప్పినట్లు బస్సులకు లోపల వెలుపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి దొంగతనాలు నివారించేలా చూడాలన్నారు. ఇప్పటికే బస్సులలో కిక్కరించిన జనంతో ప్రయాణాలు జరుగుతున్నాయని, దీనికి తోడు మహిళలకు ఉచిత ప్రయాణంతో ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, దీనిని సంబంధిత అధికారులు క్రమబద్ధీకరించి సీట్ల పరిమితి ప్రకారమే ప్రయాణించేలా చూడాలని కోరారు. ఇంత అభివృద్ధి చెందిన రోజుల్లో కూడా ప్రయాణికులు బస్సులోని సీటు కోసం పరుగులు తీస్తూ! వాకిలి, కిటికీలు అన్న తేడా లేకుండా ఎగబడి ఒలంపిక్ లో పథకాన్ని సాధించినట్టుగా బస్ లో సీట్లును సాధించుకుంటున్నారని, ఈ పద్ధతి మారాలని, ప్రయాణికులు అందరూ హుందాతనంతో ఉండాలన్నారు,టికెట్లు బుకింగ్ కౌంటర్ నందు నెంబర్ల వారీగా తీసుకుని సీట్ల పరిమితి ప్రకారమే ప్రయాణించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రవి, విజయకుమార్, మునిరెడ్డి, ప్రతాప్ రెడ్డి,రమ్యానాయుడు తదితరులుటౌన్ సర్వీస్ బస్సులను నడపండి.

## ఎంబిబిఎస్ విదేశీ విద్యపై అవగాహన కార్యక్రమం

### నేడు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో 10 గంటలకు రీజినల్ కోఆర్డినేటర్ నాగమణి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, వోక్స్ ఓవర్సీస్ సౌజన్యంతో, కడప జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు విదేశీ విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరగనుందని నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు, సందర్భంగా వారు ఇచ్చిన వివరాల మేరకు అమెరికా, రష్యా, జార్జియా, ఫిలిప్పైన్స్, ఇటలీ, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఆర్మేనియా, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఎంబిబిఎస్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్, హోటల్ మేనేజ్‌మెంట్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర కోర్సులపై నిపుణులు పూర్తి వివరాలు అందిస్తారన్నారు, తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత విద్యను అందించే విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందే విధానం, స్కాలర్‌షిప్ అవకాశాలు, వీసా ప్రాసెస్, కోర్సు ఎంపిక వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించబడుతుందన్నారు, విదేశీ చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరై, తమ భవిష్యత్ విద్యా ప్రణాళికలను సుస్పష్టంగా రూపొందించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ముందస్తు నమోదు కోసం 7702172568 నంబర్‌కి సంప్రదించవచ్చుని అన్నారు.

## శ్రీ పాలకొండ రాయ స్వామి సన్నిధిలో 4వ వారం శ్రావణమాస మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం

### శ్రీ భద్రాద్రి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేటూరి రామచంద్రారెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రావణమాస మహోత్సవ సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడు శేషశైలా వాసుడు ఆ శేషాచలం పర్వతావలిలో తొలి గడప కడప నగర పరిధిలో సాక్షాత్తుగా ఏడుకొండలవాడే శ్రీ పాలకొండరాయుని గా వెలసి పుణ్యక్షేత్రంలో భక్తాదులకు అన్నప్రసాదం ను శ్రీ భద్రాద్రి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి వితరణ చేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పెద్ద ఎత్తున బకాదులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ పాలకొండరాయుని క్షేత్రంలో శ్రావణ మాస మహోత్సవం ఆఖరి శనివారం వైభవంగా జరిగిందన్నారు. ఈ శ్రావణమాసం నాలుగు శనివారాలలో అన్న ప్రసాద వితరణ పాల్గొన్న భక్తులందరూ శుభకరమైన శ్రావణమాసంలో శ్రీ పాలకొండ స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదంలో భక్తాదులందరు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న డిప్యూటీ తాసిల్దార్ కె.నాగరాజు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఎంఎల్ఎస్ గోదాంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న కే నాగరాజుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు ఉద్యోగంలో చేసిన సేవలను గుర్తించి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఫరూక్ నాగరాజుకు విశిష్ట సేవ పత్రాన్ని వారి చేతుల మీదుగా ఆగస్టు 15 రోజున అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఈ సేవ పథకాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పథకాలు మరెన్నో అందుకుంటానని ఆయన ఆకాంక్షించారు.

## బీసీ గురుకుల పాఠశాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండల పరిధిలోని ఓనిపెంట జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు కృష్ణుడు గోపికల వేష ధారణలతో పిల్లలను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికలు, కుచేలుడు వేషధారణలో అలరించారు. అనంతరం చిన్నారులచేత ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణుడి గొప్ప తనం, లీలల గురించి విద్యార్థులకు ఆయా పాఠశాలల యాజమాన్యం వివరించారు.

## జూటూరు విజయ్ కుమార్‌కు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణానికి చెందిన మదర్ తెరిసా సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ కు 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం కడప పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు రాష్ట్ర మైనార్టీ శాఖ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.పారుక్, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంషాపత్రం అందజేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జూటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి కడప జిల్లా స్థాయిలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి నాకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం రావడం చాలా సంతోషదాయకం.. అంతే కాకుండా నాతో కూడా కలసి ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నటువంటి నా తోటి సేవకు లుకుసేవా పత్రం రావడానికి సహకరించిన మై భారత్ యువ అధికారి పి. ప్రదీప్ కుమార్, అలాగే సేవా కార్యక్రమాలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృత జ్ఞతలు తెలియజేస్తూన్నారు. ఈ కార్యక్రమంలో కానాల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్. నాగ సుబ్బారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం కడప రోడ్డు ఆకుల కాంప్లెక్స్ నందు శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యల్.నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరుగుతున్నాయని, ఈ మహాసభకు మైదుకూరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్మికులు, కర్షకులు తరలివచ్చి జయప్రదం చేయాలని నాగసుబ్బారెడ్డి కోరారు. ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు వేలాది మందితో మహా ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24, 25వ తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందని ఈ సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి నిన్నటి దినంతో 79 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ ప్రజల జీవన పరిస్థితులలో ముఖ్యంగా కష్టజీవులైన కార్మిక, రైతాంగ, ఉద్యోగ , ఉపాధ్యాయ, అసంఘటిత రంగ శ్రమజీవులలో మెరుగైన మార్పులేమీ కనబడలేదని, ఈ పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాలను ప్రోత్సహిస్తూ లక్షలాది రూపాయలు వారికి రాయితీల రూపంలో అందిస్తూ, ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మి వేస్తూ ఈ ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని, పోరాటాలతోనే ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సహాయ కార్యదర్శి ఎస్. షా వల్లి, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ. వి. శివరాం, బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శి పి. ప్రభాకర్, చాపాడు మండల కార్యదర్శి కె. రామాంజనేయులు, మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు , దువ్వూరు మండల కన్వీనర్ జి. రవి, కార్యవర్గ సభ్యులు బి. పీరయ్య, ఎస్. నారాయణ, చేజర్ల రవి, ఎం. విజయలక్ష్మి, పి. వి. రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక మహిళల కోసం మలబార్‌లో రత్నాభరణాలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** సామాజిక బాధ్యత కల్గిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కోటిరెడ్డి సర్కిల్ స్టోర్ లో శనివారం వ్యానా కలెక్షన్ ఆవిష్కరణ జరిగింది.మలబార్ గోల్డ్ విలువైన ఖాతాదారుల కుమార్తెలు అధ్బుతమైన వజ్రాభరణాలు ధరించి సందడి చేశారు.ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ హెడ్ లేసన్ సత్యన్ మాట్లాడుతూ మా విలువైన కస్టమర్ల కుమార్తెలు వజ్రాభరణాల సేకరణ, ప్రదర్శనలో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి మహిళ ప్రత్యేకతను చాటేలా జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ఉంటుందని చెప్పారు. సొగసైన కలెక్షన్‌లతో పాటు అధ్బుతమైన రత్నాలు, అన్ కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాలు లభిస్తాయని తెలిపారు. అన్ని ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు.ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.ఆధునిక మహిళలకు సరైన ఆభరణాలు ఉన్నాయని, మలబార్ స్టోర్‌ను సందర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ స్టోర్ మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్, కడప మేనేజ్‌మెంట్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఒక వ్యక్తికి ఒకే ఓటు




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేశారు. ఈరోజు ఏఐసిసి మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమం చాలా గొప్ప ఈ కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలందరూ స్వాగతించాలని ప్రతి ఒక్క మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండాలని అంతేకాకుండా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి పౌరునికి ఒక్క ఓటు మాత్రమే ఉండే విధంగా చూస్తాడని ప్రస్తుతము ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఓటు వేసుకునే హక్కును కోల్పోతున్నారని ఎవరి ప్రభుత్వం రావాలంటే వారి ఇష్టారాజ్యంగా ఓట్లు వేసుకుంటు ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తున్నారని వీటిని అన్నిటిని వ్యతిరేకిస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు ఒక ఉద్యమం చేపట్టారని. దానికి అందరూ మద్దతు ఇచ్చి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు ప్రజలందరికీ న్యాయం జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు

## మాజీ ఏపీఐఐసీ డైరెక్టర్ ని సన్మానించిన నూతన ఆర్య వైశ్య సంఘ సభ్యులు...

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేటలో గత వారంలో నూతన ఆర్య వైశ్య సంఘానికి ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో గెలుపొందిన నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మడియాల మురళీకృష్ణ శుక్రవారం నాడు వారి కార్యవర్గసభ్యులతో కలసి ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ని వారి స్వగృహం లో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా దుగ్గిరెడ్డి గంగాధర రెడ్డి మాట్లాడుతూ వాసవీ కన్యక పరమేశ్వరి మాత ఆశీసులతో లభించిన పదవిని బాధ్యతగా భావించి ఆ తల్లి కి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య ప్రముఖులు, కొణతలపల్లి మోహనరావు,గాధంశెట్టి సుబ్రహ్మణ్యం, కలెక్టర్ సత్యం, ఎలిశెట్టి రఘు, మేడా వెంకటేశ్వర్లు, కారంశెట్టి సుబ్బారావు, జక్కా సత్యం, ఎలిశెట్టి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సంఘ్'.. సవర్కర్‌కు రాజ్య మర్యాద.... మోడీ దేశద్రోహం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పంద్రాగస్టు రోజున స్వాతంత్య్ర దినోత్సవంలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం లోని పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపే పోస్టర్ లో జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లతో పాటు ఆర్ఎస్ఎస్ కు చెందిన సవర్కర్ కు అత్యున్నత స్థానం కల్పిస్తూ ఫోటో ప్రచురించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఆర్ఎస్ఎస్ పైదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసినట్లు అబద్ధాలు చెప్పడాన్ని తప్పు పట్టారు. సదరు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన పోస్టర్లో మహాత్మా గాంధీ కంటే పై స్థాయిలో సవర్కర్ ఫోటోను ప్రచురించి స్వాతంత్య్ర దినోత్సవాన్ని అవహేళన చేశారని ఆరోపించారు. మహాత్మా గాంధీ నీ హత్య చేసిన గూడ్సే ముఠాలో సవర్కర్ పాత్ర కూడా ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు ఉన్నాయన్నారు. కేవలం హిందూ మత అజెండాతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ విధానకర్తగా అనే వాస్తవం బహిరంగ రహస్యమన్నారు. మోడీ ప్రసంగంలో ముస్లింలను రోహింగ్యాలంటూ మత విద్వేష ప్రసంగం చేశారని విమర్శించారు. గత పదకొండేళ్ల కాలంలో కేవలం మత విద్వేషంతోనే మోడీ పాలన సాగించాడని ఆరోపించారు. ప్రస్తుతం మూడు సార్లు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ఓట్ల దొంగ గా ప్రజల అవమానాలు ఎదుర్కొంటున్నాడన్నారు. ఎర్రకోట నుండి ప్రశంసంగిస్తూ మత విద్వేషానికి మోడీ పాల్పడ్డాడని విమర్శించారు. భరతజాతికి దేశ సర్వమాధికారానికి బద్ధ శత్రువైన ఆర్ఎస్ఎస్ కు అనుకూలంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరంభించిన "ఓట్ల దొంగ" – "గద్దె దిగు" ఉద్యమం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లు తెలిపారు.

# శ్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి శ్రీకారం..!

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చ జెండా ఊపి ప్రారంభించిన – మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.. టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, – కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..



బద్వేల్, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అత్యంత ప్రాధాన్యం ఉన్న మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం రానే వచ్చిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ తో సహా ఈ పథకం వర్తించనుందని, ఆర్టీసీకి చెందిన మొత్తం బస్సుల్లో 74% శాతం రాష్ట్ర వ్యాప్తంగా 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు, థర్డ్ జెండర్లు ఏదో ఒక గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తో ఉచితబస్సు ప్రయాణం వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని వారు సూచించారు.ఈ చారిత్రక నిర్ణయంతో రాష్ట్రంలోని 2.622కోట్ల మంది మహిళలకు ప్రయోజనం చేకూరనుందని, శ్రీ శక్తి పథకంతో ఏడాదికి 1.942కోట్లు ఆర్థిక భారం ప్రభుత్వంపై పడనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేసి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి పరిచయం చేశారన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగానికి చేరుకున్న పలువురు మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్థిక పరిస్థితులను అధిగమిస్తూ చాకచక్యంతో చాణిక్యుడులా ఆదాయం సృష్టించి సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చంద్రమోహన్ , ఆర్టీసీ డిఎం నిరంజన్,బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమల్లపూడి వరప్రసాద్ సింగసాని బుజ్జి బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి మరియు కూటమి నాయకులు మహిళలు పలువురు పాల్గొన్నారు.

### ప్రైవేట్ విద్యకు ఉచిత

## సీట్ల గడువు పొడగింపు

### ఈనెల 20 వరకు దరఖాస్తులకు అవకాశం

**అట్లూరు, మేజర్‌న్యూస్:** విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఉచిత విద్యకు గడువు పొడిగించినట్లు అట్లూరు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ-1 విలియం రాజు, ఎంఈఓ-2 ఖాదర్ వల్లి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లల కోసం ప్రైవేటుఅన్ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్యను అమలు చేస్తుందన్నారు ఐదేళ్లు నిండిన పిల్లలు ఒకటో తరగతి ప్రవేశానికి అర్హులన్నారు ఈనెల 20 తేది వరకు ఆన్ లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు గ్రామాలకు ఐదు కిమీ దూరంలో ఉన్న ప్రైవేటుఅన్ ఎయిడెడ్ పాఠశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను అందించేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, ఓబీసీ,ఓసి వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఈ అవకాశం కల్పించడం జరిగిందన్నారు బర్త్ సర్టిఫికెట్, ఆదాయ నివాస కుల ధ్రువీకరణ పత్రం తో పాటు ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతో www.csc.ap.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## ఈనెల 19న రాజంపేటకు వైఎస్ జగన్



**కడప – మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19న రాజంపేట మండలం ఆకేపాడు గ్రామానికి రానున్నారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. వైఎస్ జగన్ హెలికాప్టర్ లో దిగడానికి ఆకేపాడు గ్రామం వద్ద జరుగుతున్న పనులను ఆయన శనివారం పరిశీలించారు. తన తమ్ముడి కుమారుడి రిసెప్షన్లో పాల్గొనడానికి జగన్ రానున్నారని ఆయన తెలిపారు

## 19 నుండి దేవుని కడప ఆలయంలో దర్శనం బంద్

కడప – మేజర్ న్యూస్: ఈ నెల 19 నుండి దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనం బంద్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆలయంలో జీర్ణోద్ధరణ పనుల నేపద్యంలో అంతరాలయ దర్శనం నిలిపివేస్తున్నారు. దాదాపు 6 నెలల పాటు ఆలయంలోని బాలాలయంలో శ్రీవారి దర్శనానికి ఏర్పాటు. ఇప్పటికే బాలాలయాన్ని నిర్మిస్తున్న అధికారులు. 18, 19 టీటీడీ అర్చకులచే హెూమాల నిర్వహణ. 19 నుండి బాలాలయంలో శ్రీవారికి నిత్య కైంకర్యాలు, భక్తులకు దర్శనం లభించనుంది .